

పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టు సంఘాల నేతలు



పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టు సంఘాల నేతలు



పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు



గోరంట్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడీపీ, జనసేన నాయకుల నిరసన



ధర్మవరంలో ర్యాలీ చేస్తున్న ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు, టీడీపీ, బీజేపీ, జనసేన, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు



హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ముందు టీడీపీ నాయకుల నిరసన

నిరసన జ్వాల

ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి అన్నివర్గాల ఖండన

రోడ్డెక్కిన విపక్షాలు, జర్నలిస్టు, విద్యార్థి, ప్రజాసంఘాలు

అధికారులకు వినతులు

జిల్లావ్యాప్తంగా ఆందోళనలు... ర్యాలీలు, నినాదాల హోరు

వైసీపీ మూకల వీరంగాన్ని అన్నివర్గాలు తప్పుబట్టాయి. అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల ఆటవిక దాడిని ఖండించాయి. ఈ గూండాగిరీని తప్పుబడుతూ రోడ్డెక్కాయి. ప్రతిపక్షాలు, జర్నలిస్టు, విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ర్యాలీలు, నినాదాలతో హోరెత్తించారు. దారుణంగా దాడి చేసిన వైసీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఆ మేరకు అధికారులకు వినతులు సమర్పించారు.

- పుట్టపర్తి, ఆంధ్రజ్యోతి



కదిరిలో ర్యాలీ చేస్తున్న పాత్రికేయులు, వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకులు



మడకశిర తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

పుట్టపర్తిలో..

జిల్లా కేంద్రంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయులు కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగారు. జర్నలిస్టు నేతలు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులను అరికట్టకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. దాడులకు సీఎం జగన్ బాధ్యత వహించాలని కోరారు. శ్రీకృష్ణపై దాడిచేసిన వారిని హత్యాయత్నం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అక్కడే ఉన్న ఎస్పీ మాధవరెడ్డికి వినతి సమర్పించారు. కార్యక్రమంలో విలేకరులు పుల్లయ్య, శ్రీనివాసులు, సీపీఎం ఇంతియాజ్ బాబు, మరళి, కేశవ, హరి, రమణ, నాగరాజు, సాయి, గోపాల్, మూర్తి, శివ, హరిప్రసాద్, మారుతీప్రసాద్, రామాంజనేయులు, రంగారెడ్డి, కుళ్లాయప్ప, హరి పాల్గొన్నారు.



పెనుకొండలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఆధ్వర్యంలో ర్యాలీ



రొద్దంలో రాస్తారోకో చేస్తున్న పాత్రికేయులు, టీడీపీ, బీజేపీ నాయకులు



కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన నాయకులు

ఎన్నికలకు 11వేల మంది సిబ్బంది

కలెక్టర్ అరుణ్‌బాబు... మోడల్ పోలింగ్ కేంద్రం ప్రారంభం

పుట్టపర్తి, ఫిబ్రవరి 19: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు 11 వేల మంది సిబ్బందిని నియమించడానికి చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ఎస్పీ మాధవరెడ్డితో కలిసి కలెక్టర్.. మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటుపై అవగాహన కల్పించడానికి మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తద్వారా ఈవీఎంలపై ఉన్న అపోహలు తొలగిపోతాయన్నారు. జిల్లాలో 6 నియోజకవర్గాలతోపాటు రాప్తాడు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 1500 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నూతన ఓటర్ల నమూనా పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటు ఎలా వేయాలో తెలుసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో కొండయ్య, స్వీప్ అధికారి శివరంగప్రసాద్, ఆర్డీఓ భాగ్యరేఖ పాల్గొన్నారు.



మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఫ్యాను రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి

పెనుకొండ రూరల్, ఫిబ్రవరి 19: రానున్న ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పాలన ఎవరిది, విధ్వంసం ఎవరిదో ప్రజలకు తెలుసన్నారు. బూటకపు ప్రసంగాలు మాని, దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్స్ మాత్రమే జగన్‌కి అనీ, ఈ ఎన్నికలు ఆయనకు చివరివని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో 77 మంది ఎమ్మెల్యేలను జగన్ మడత పెట్టారన్నారు. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్‌కు పేదల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభ విజయవంతం అయి ఉండుంటే కవరేజీ కోసం వెళ్లిన ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై ఎందుకు దాడి చేశారో చెప్పాలన్నారు. జగన్ పేరు చెబితే బాబాయి గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ఇసుక, మద్యం మాఫియా గుర్తుకొస్తాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ రవిశంకర్, మునిమడుగు చిన్న వెంకటరాముడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీకే పార్థసారథి

అడిగేవారెవరని..!

మడకశిర రూరల్, ఫిబ్రవరి 19: ప్రజాపంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఎండీయూ వాహనం ఎప్పుడొస్తుందో తెలీదు, ఎవరికి బియ్యం ఇస్తారో అర్థంకాదు. ప్రభుత్వ నూతన విధానంతో చాలామంది బియ్యం కూడా తీసుకోలేకపోతున్నారు. అయినా.. ఆ బియ్యం ఎక్కడికెళ్తుంతో అంతా మాయ. బయోమెట్రిక్ అంటారు, బియ్యం తూకం వేస్తూనే పంపిణీ చేయాలంటారు. దీంతో పకడ్బందీగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు, అక్రమాలకు అవకాశమే లేదని పాలకులు గొప్పలు చెబుతుంటారు. క్షేత్రస్థాయిలో విరుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. బియ్యమే పంపిణీ చేయకుండా బయోమెట్రిక్ వేయించుకుంటున్నారు. బియ్యం తర్వాత ఇస్తామంటారు. ఇక దుకాణం చుట్టూ కార్డుదారుల వంతవుతోంది. రోజూ వారి వద్దకెళ్లి, వేడుకోవడం.. బియ్యం వేస్తే తీసుకోవడం.. లేదంటే వట్టి చేతులతో వెనుదిరగడం ఇదీ కార్డుదారుల దుస్థితి. బియ్యమే ఇవ్వకున్నా.. ఊరుకుండిపోవడమే. ఇంత తంతు సాగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పర్యవేక్షణ గాలికొదిలేశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

19వ తేదీ వచ్చినా..

మడకశిర మండలంలో 62 రేషన్ పంపిణీ దుకాణాలు, 26 వేల రేషన్‌కార్డులు, 12 ఎండీయూ వాహనాలున్నాయి. ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలి. చాలామందికి బయోమెట్రిక్ వేయించుకుని, 19వ తేదీ వచ్చినా బియ్యం ఇవ్వట్లేదు. దీంతో చాలామంది డీలర్ షాపు,ఇళ్ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 80 శాతం మందికి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు. బియ్యం స్టాక్ ఉన్నా.. మిగిలిన 20 శాతం మందితో బయోమెట్రిక్ వేయించుకుని ఇప్పటి వరకు పంపిణీ చేయలేదు. మండలంలోని దిగువ రామగిరిలోని ఎఫ్‌పీ షాపులో శనివారం కార్డులకు బియ్యం పంపిణీ పంపిణీ చేపట్టారు. బయోమెట్రిక్ వేయించుకున్నారు. బియ్యం మాత్రం ఇవ్వలేదు. పంపిణీ గడుతు ముగిసి నాలుగు రోజులైనా నేటికీ కార్డుదారులకు బియ్యం అందలేదు. దీంతో వారు షాపు వద్ద ఇలా పడిగాపులు కాస్తున్నారు. విషయం సోమవారం బయటకు పొక్కడంతో వెంటనే అప్రమత్తమయ్యారు. రాత్రిలోగా బియ్యం పంపిణీ చేస్తామని ఎఫ్‌పీ షాపు నిర్వాహకుడు అధికారులకు చెప్పుకున్నట్లు సమాచారం.

చర్యలు తీసుకుంటాం

కార్డుదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేయని డీలర్లు, ఎండీయూ వాహనదారులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు బయోమెట్రిక్ వెయించుకుని, బియ్యం అందని వారికి వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం.

- హారతి, డిప్యూటీ తహసీల్దార్, మడకశిర



బయోమెట్రిక్ వేసి బియ్యం కోసం ఎఫ్‌పీ షాపు వద్ద వేచివున్న లబ్ధిదారులు

వైసీపీ కన్వీనర్లతో బంతాట..!

ఆదుకోమన్నందుకు ఒకరు ఔట్.. మరో ఇద్దరి మార్పునకు రంగం సిద్ధం

హిందూపురం, ఫిబ్రవరి 19: వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వచ్చాక ఆ పార్టీ కన్వీనర్లతో బంతాట ఆడుతున్నారు. గతంలో ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఉన్నపుడు నియమించిన కన్వీనర్లను ఒక్కొక్కరినే మార్చుతూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. సాధారణంగా ఎన్నికలు సమీపిస్తున్న రోజుల్లో పార్టీ పదవుల జోలికెళ్లడానికి ఎవ్వరూ సాహసించరు. ఎన్నికల సమయంలో పార్టీ పదవులు మార్చితే ఆ ఎఫెక్ట్ ఫలితాలపై పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుత సమన్వయకర్త వాటిని పట్టించుకోకుండా మార్చుతుండడంతో అధికార పార్టీలో ఆందోళన మొదలైంది. వైసీపీలో కన్వీనర్ల మార్పు నియోజకవర్గంలో ముఖ్యంగా మైనార్టీల్లో కలకలం రేపింది.

ఆదుకోమన్నందుకు..

ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం పర్యటన సందర్భంగా పట్టణానికి చెందిన మైనార్టీ కార్యకర్త లేపాక్షి మండలంలో జరిగిన సమావేశానికి వెళ్లాడు. అక్కడ అస్వస్థకు లోనయ్యాడు. అయినా మంత్రి గానీ, ముఖ్యనేతలుగానీ పట్టించుకోలేదు. వెంటనే కుటుంబసభ్యులు బెంగళూరు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ కార్యకర్త మృతిచెందాడు. ఇంత జరిగినా సమన్వయకర్తగానీ, ఇతర ముఖ్యనేతలుగానీ ఆ కుటుంబాన్ని పట్టించుకోలేదు. దీంతో పట్టణ ఏ-బ్లాక్ కన్వీనర్‌గా ఉన్న సీపీసీ సాదిక్ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని.. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో సమన్వయకర్త వద్ద ఉన్నవారు కొంతమంది కన్నెర్రజేశారు. ఎలాగైనా అతడిని పదవి నుంచి తప్పించాలని పట్టుబట్టారు. అందుకు సమన్వయకర్త భర్త తలూపడంతో అతడిని పక్కన పెట్టి మరొకరికి బాధ్యతలు అప్పగించారు. సాదిక్‌కి పదవి ఇచ్చి మూడు నెలలు కూడా కాలేదు. అప్పుడే పదవిని పీకేశారు. చిలమత్తూరు మండల కన్వీనర్‌ను కూడా మార్చేశారు.

మరో ఇద్దరి మార్పునకు సిద్ధం

నియోజకవర్గంలో ఐదుగురు కన్వీనర్లు ఉండగా... ముగ్గురిని మార్చారు. మరో ఇద్దరిని కూడా మార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. లేపాక్షి కన్వీనర్‌ను మార్చాలని మండలంలోని ఓవర్గం పట్టుబట్టింది. ఇప్పటికే పలుదఫాలు సమన్వయకర్తపై ఒత్తిడి తెచ్చారు. ఎన్నికల వరకు కొనసాగించాలని కొందరు కోరుతుండగా.. మెజార్టీ వర్గం మాత్రం అతడిని తప్పించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ఎన్నికలకు ముందో.. తరువాతో.. మార్పు జరగవచ్చు. మరో కన్వీనర్‌ను మార్చేందుకు తీవ్ర పయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఆ కన్వీనర్ విషయంలో తలెత్తుతున్న పరిణామాలను ఆసరాగా తీసుకుని తొలగించాలంటూ ఓ వర్గం గట్టిగా పట్టుబట్టింది. పదవి కోసం పలువురు పోటీ పడుతున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో కన్వీనర్ల బాధ్యతలు అధికంగా ఉంటాయనీ, ఆర్థికపరమైన అంశాలు కూడుకుని ఉంటాయి కాబట్టి వాటి కోసం డిమాండ్ పెరిగింది. ఏది ఏమైనా హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ ముఖ్యనేతలు.. మండల కన్వీనర్లతో బంతాట ఆడుతున్నారని ఆ పార్టీ వారే బహిరంగంగా చెప్పుకుంటున్నారు.

ఎక్స్‌కవేటర్లతో బెదిరిస్తే.. బుల్డోజర్లతో వస్తాం

- వైసీపీ నాయకులకు పరిటాల శ్రీరామ్ హెచ్చరిక



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, ఫిబ్రవరి 19: టీడీపీ శ్రేణుల ఇళ్లను ఎక్స్‌కవేటర్లతో కూల్చేస్తామని వైసీపీ నాయకులు బెదిరిస్తే.. తాము బుల్డోజర్లతో వస్తామని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. స్థానిక మారుతీరాఘవేంద్రస్వామి కల్యాణమండపంలో సోమవారం వైసీపీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు.. శ్రీరామ్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. వీరిలో చేనేత వర్గానికి చెందిన ముఖ్య నేతలు కూడా ఉన్నారు. వారికి ఆయన కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీరామ్ మాట్లాడుతూ.. టీడీపీ కార్యకర్తల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అధికార మదంతో వైసీపీ నాయకులు పదేపదే.. ఎక్స్‌కవేటర్లతో టీడీపీ వర్గీయుల ఇళ్లు కూల్చేస్తామని బెదిరిస్తే భయపడేది లేదన్నారు. తాము బుల్డోజర్లతో వస్తామంటూ హెచ్చరించారు. ధర్మవరంలో చేనేతలు రాజకీయాలకు దూరంగా తమ పనుల్లో నిమగ్నమై ఉంటారన్నారు. వైసీపీ పాలనలో వారిపై వేధింపులు అధికమయ్యాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వారికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. చేనేత పరిశ్రమను కాపాడటమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూపిస్తామని శ్రీరామ్ హామీ ఇచ్చారు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని శ్రీరామ్ తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్ దగ్గర నుంచి ఎమ్మెల్యేలు, కిందిస్థాయి కార్యకర్తల వరకు అందరూ దాడుల ఉద్దేశంతోనే ఉన్నారనీ, అందుకే ఆటవిక రాజ్యంలో ఉన్నట్టుగా శ్రీకృష్ణపై దాడి చేశారన్నారు.

సిగ్గుపడదాం..!







శ్రీకృష్ణపై దాడి చేసింది నేర చరితులు

కర్ణాటక మద్యం, రేషన్ బియ్యంతో దందా

దాడి వీడియోలు చూసి గుర్తు పట్టిన స్థానికులు

సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులతో పైశాచిక ఆనందం

ఒకడు కర్ణాటక మద్యం అమ్ముతుంటాడు. ఇంకొకడు రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలించి అమ్మి.. సొమ్ము చేసుకుంటాడు. వేరొకడు స్థానికులపై అకారణంగా దాడి చేస్తాడు. వారిపైనే ఎదురు కేసులు పెడతాడు. ఇలా ఒక్కొక్కడిది ఒక్కో నేర చరిత్ర..! కొందరు పోలీసు రికార్డుల్లో ఉన్నారు. మరికొందరు అధికార పార్టీ అండతో రికార్డులకు ఎక్కలేదంతే..! నేరాలు చేసినా ఎవరూ ప్రశ్నించకూడదని.. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులు తమకు బాగా తెలుసని చెప్పుకుంటారు. వారితో దిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఫోజులు కొడుతుంటారు. వీళ్లంతా ఎవరో కాదు..! విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణ కోల్పోయి దాడికి తెగబడ్డ మందలోని అసాంఘిక శక్తులు. ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల పరిధిలో వీరి ఆగడాలను భరించలేని జనం.. ఆంధ్రజ్యోతి సిబ్బందితో తమ ఆవేదనను పంచుకుంటున్నారు. ఇంకో చిత్రమేమిటంటే.. మహిళ మెడలో గొలుసు తెంచుతుంటే.. అక్కడి జనం శ్రీకృష్ణను కొట్టారంట..! ఇలా సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు..! శ్రీకృష్ణ జేబులో పర్సు లాక్కున్నారు. సెల్ ఫోన్‌లు లాక్కున్నారు. రూ.లక్షల విలువైన కెమెరా లాక్కున్నారు. అర్థమైందా..? ఎవరు దొంగలో..! ఎవరు పిక్ పాకెటర్లో..! సిద్ధం సభలో చొరబడ్డ దొంగల ముఠా ఈ దాడి చేసిందా..? లేక నిజంగానే మంత్రి, ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకుల అండ ఈ ముఠాకు ఉందా..? స్పందించాల్సింది అధికార పార్టీనే..! సమాధానం చెప్పాల్సింది ఓట్లేసి గెలిపించిన ప్రజలకే..! ఫేక్ పోస్టులు పెట్టి.. నైతికంగా దెబ్బతీయాలని చూస్తే.. మీరు ఆకాశం మీద ఉమ్మేసినట్లే..! ఈ దుశ్చర్యను అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఖండించడం, ఆవేదన వ్యక్తం చేయడాన్ని స్వాగతిస్తున్నాం..!

పోలీసులు స్పందించి ఉంటే ఇంత జరిగేది కాదు



సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి జరిగే సమయంలో అక్కడున్న పోలీసులు స్పందించి ఉంటే ఇంత జరిగేది కాదు. వైసీపీ అల్లరిమూకలు ఆటవికంగా శ్రీ కృష్ణపై దాడి చేయడం దారుణం. సాక్షాత్తు సీఎం సభలో దాడులు జరుగుతున్నాయంటే ఆయన స్వభావం ఏమిటో అర్థమవుతోంది. సభలో వందలాది మంది అల్లరిమూకలు మద్యం సేవించి చెలరేగిపోయారు. ఇదంతా వారి నాయకుడి ఆదేశానుసారమే జరిగింది. మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. ఫొటో గ్రాఫర్‌పై దాడి చేసినవారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

- పరిటాల సునీత, మాజీ మంత్రి

సీఎం జగన్ బాధ్యత వహించాలి



సీఎం చేపట్టిన సిద్ధం బహిరంగ సభలో ఆయన సమక్షంలోనే ఫొటో గ్రాఫర్ శ్రీ కృష్ణపై దాడి జరిగింది. ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలి. సీఎం బాధ్యతారాహిత్యంతోనే ఈ దాడి జరిగింది. రాబోవు ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ గూండాలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు. ఉరవకొండలో జర్నలిస్టులపై దాడి జరిగినప్పుడు దోషులపై చర్యలు తీసుకొని ఉంటే... ఇప్పుడు ఈ సంఘటన జరిగేది కాదు. పోలీసులు ఇప్పటికైనా జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.

- కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణా రహితంగా దాడి చేసిన వైసీపీ అల్లరి మూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. జగన్ తనకు ఒక పేపర్, మీడియా ఉన్న సంగతిని మరిచినట్లు ఉంది. ప్రభుత్వాలు మారితే వారి మనుగడ ఏమిటో అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. టీడీపీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీ అల్లరిమూకలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. ప్రజాస్వామ్యంలో గొంతులు ప్రశ్నిస్తూనే ఉంటాయి. అందుకు సమాధానాలు చెప్పాలి.

- పయ్యావుల కేశవ్, పీఏసీ చైర్మన్

దాడి నీచమైన చర్య



రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి నీచమైన చర్య. సిద్ధం సభలో సీఎం జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే వైసీపీ రౌడీలు రెచ్చిపోయి దాడికి తెగబడ్డారు. శ్రీకృష్ణను టార్గెట్ చేసి దారుణంగా కొడుతుంటే పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో పరిస్థితి మరింత అదుపు తప్పింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు కలుగజేసుకొని దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. శ్రీకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం.

- పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి

దాడి అమానవీయం



ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్‌పై వైసీపీ గూండాల దాడి అమానవీయం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సాక్షి విలేకరులు బహిరంగ సభలకు ఎప్పుడూ వచ్చినా ఎవరినీ చితకబాదిన సంఘటనలు లేవు. రాష్ట్ర ప్రజలు ఒక నియంత పాలనలో ఉన్నారనేందుకు రాప్తాడు సిద్ధం సభలో ఫొటోగ్రాఫర్ శ్రీ కృష్ణపై జరిగిన దాడే నిదర్శనం. వ్యవస్థలను మేనేజ్ చేయడమే కాదు... అవసరమొస్తే ఎవరినైనా ఏమైనా చేయగలమంటూ వైసీపీ గూండాలు ప్రవర్తిస్తుండటం దారుణం. పోలింగ్ సజావుగా జరగకుండా చేసేందుకు వైసీపీ కార్యకర్తలను సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నట్లు ఉంది.

- వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



మీడియా ప్రతినిధులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూకలు విచక్షణారహితంగా దాడి చేయడం హేయం. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం వైసీపీ దుర్మార్గ పాలనకు నిదర్శనం. సిద్ధం సభ అట్టర్ ఫ్లాప్ అయిందన్న అక్కసుతో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దోషులను వెంటనే అరెస్టు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేయాలి. సిద్ధం సభలో వైసీపీ కార్యకర్తలను కంట్రోల్ చేయలేకపోయిన సీఎం జగన్‌పైనా కేసు నమోదు చేయాలి.

- బీకే పార్థసారథి, టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు

దాడి హేయం..



ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి చాలా హేయమైన సంఘటన. ప్రజాస్వామ్యంపై గౌరవం లేనివారు చేసే పిరికి చర్య ఇది. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఆక్రోశంతో వైసీపీ నాయకులు దాడికి పాల్పడుతున్నారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని నమ్మే జగన్ పాలనలో ఇటువంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- జితేంద్రగౌడు, మాజీ ఎమ్మెల్యే

ప్రభుత్వానిదే బాధ్యత..



సమాజంలో వాస్తవాలను వెలికి తీసి ప్రజలకు తెలియజేసే జర్నలిస్టులపై వైసీపీ అల్లరి మూకలు దాడులు చేయడం దారుణం. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్రంలో జర్నలిస్టుల పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడడం పరిపాటిగా మారింది. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

- వెంకటశివుడు యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్రంలో గూండారాజ్యం..



రాష్ట్రంలో గూండా రాజ్యం నడుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ అల్లరిమూకలు దాడులు చేయడమే ఇందుకు నిదర్శనం. వైసీపీ పాలనలో జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రజలకు రక్షణ కరువవుతుంది.

-ఉమామహేశ్వరనాయుడు, టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్

అల్లరిమూకలను వెంటనే అరెస్ట్ చేయాలి



ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ దాడి చేసిన అల్లరిమూకలను వెంటనే అరెస్ట్ చేయాలి. వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి. నిత్యం దాడులతో వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి.

-ఉన్నం హనుమంతరాయచౌదరి, మాజీ ఎమ్మెల్యే

దాడులకు సిద్ధం చేసినట్లుంది...



సిద్ధం సభలో జగన్ ప్రసంగం వింటే ఆ పార్టీ నాయకులను ఇక దాడులకు సిద్ధమా అని హెచ్చరికలు ఇచ్చినట్లు ఉంది. దీనివల్లే వైసీపీ అల్లరి మూకలు రెచ్చిపోయి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన మీడియాపై తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయి. మీడియా స్వేచ్ఛను కాపాడాలి. కేంద్రం, అత్యున్నత న్యాయస్థానాలు కలుగజేసుకుని పాత్రికేయులకు రక్షణ చట్టాలను తీసుకురావాలి. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తాం.

-అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి

దాడి చేసి.. ఎదురుదాడా..?

శ్రీకృష్ణపై దుష్ప్రచారాన్ని నియంత్రించండి

వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలాకు రాంభూపాల్ లేఖ




అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 19: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసింది కాక, వైసీపీ సోషల్ మీడియాలో అతనిపై దుష్ప్రచారం చేయడం తగదని, దీన్ని నియంత్రించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యకు సోమవారం ఆయన లేఖ రాశారు. సిద్ధం సభలో అల్లరి మూకలు ఫొటో జర్నలిస్టుపై పాశవికంగా దాడి చేయడం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. దాడికి కారకులైనవారిని అరెస్టు చేయించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సభను నిర్వహించిన వైసీపీపై ఉందని అన్నారు. అందుకు భిన్నంగా దాడికి గురైన వ్యక్తిపైనే వైసీపీ సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై జోక్యం చేసుకుని, అసత్య ప్రచారాలను ఆపాలని పైలా నరసింహయ్యను కోరారు. వృత్తిరీత్యా ఆంధ్రజ్యోతిలో పనిచేస్తున్న శ్రీకృష్ణ అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడని పేర్కొన్నారు. గత 18 సంవత్సరాలుగా శ్రీకృష్ణ అన్ని రాజకీయ పార్టీలు, అనేకమంది నాయకులకు సుపరిచితుడని అన్నారు. అలాంటి వ్యక్తిమీద దాడి జరిగితే దాన్ని ఖండించి, అల్లరి మూకలను నియంత్రించాల్సిందిపోయి, తప్పుడు ప్రచారాలు చేయడాన్ని ప్రజలెవరూ సహించరని పేర్కొన్నారు. శ్రీకృష్ణ మహిళల చైన్ లాగాడని, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని వైసీపీ సోషల్ మీడియాలో అబద్ధపు ఆరోపణలు చేయడం అభ్యంతరకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు ప్రజల విశ్వాసాన్ని పొందవని, ఇప్పటికైనా జోక్యం చేసుకుని సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని నియంత్రించాలని పైలా నరసింహయ్య ఆయన కోరారు.



నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గౌస్ ఆధ్వర్యంలో...

ప్రశ్నించే గొంతును నొక్కడం హేయమైన చర్య: ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం, ఫిబ్రవరి 19: ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అవనీతి, అరాచకాలు, దౌర్జన్యాలను ప్రశ్నించే మీడియా గొంతు నొక్క డం, పాత్రికేయులపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఎ మ్మెల్యే బాలకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద ఆదివారం జరిగిన సిద్ధం సభలో ముఖ్య మంత్రి జగన్ అక్కడే ఉన్న సమయంలోనే... విధి నిర్వహణలో భాగం గా ఫొటోలు తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. సమాచార సేకరణకు వెళ్లిన పాత్రికేయులపై వైసీపీ నాయకులు దాడి చేయడం దుర్మార్గ మన్నారు. రాష్ట్రంలో పాత్రికేయులపై దాడులు పెరిగాయని, వారికి రక్షణ కరవైందన్నారు. వారి రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కాలనుకోవడం హర్షించేదగినది కాదన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజు మరెంతో దూరంలో లేదని, ప్రజలందురూ గమనిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. వైసీపీ నాయకులు దాడిలో గాయపడిన శ్రీకృష్ణకు సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.



కళ్యాణదుర్గంలో కళ్లకు గంతలు కట్టుకుని ఉమామహేశ్వనాయుడు నిరసన



గుత్తిలో వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో...



హిందూపురంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తున్న జర్నలిస్టులు



పెనుకొండలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సవిత



సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద...

వెరీ బ్యాడ్..!

ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానవీయం

చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటాం

ఎస్పీ అన్బురాజన్



ఎస్పీ అన్బురాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానవీయమని ఎస్పీ అన్బురాజన్ విచారం వ్యక్తం చేశారు. దాడి వీడియోను తాను చూశానని, 'వెరీ బ్యాడ్' అని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు విన్నవించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. దాడి చేసినవారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని ఎస్పీని కోరారు. దీనికి ఎస్పీ స్పందిస్తూ.. దాడి ఘటన గురించి తనకు ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో తెలిసిందని అన్నారు. ఈ ఘటన గురించి తనకు సమాచారం ఇచ్చిన అందరికీ స్పందన తెలియజేశానని అన్నారు. దాడికి పాల్పడ్డవారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సిద్ధం సభ రద్దీ కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, సమస్యను పరిష్కరించేందుకు అక్కడే ఉండిపోవాల్సి వచ్చిందని అన్నారు. అందుకే ఈ ఘటన ఆలస్యంగా తన దృష్టికి వచ్చిందని అన్నారు. దాడి చేసినవారి వీడియో ఆధారాలు ఉన్నాయన్నారు. వాటి ఆధారంగా దాడి చేసిన అందరిపైనా కేసు నమోదు చేస్తామని, అరెస్టు చేస్తామని అన్నారు. ఈ సంఘటనను మానవీయ కోణంలో చూస్తున్నామన్నారు. ఎలాంటి సందేహాలు అవసరం లేదని, విధి నిర్వహణలో ధర్మంగా చేస్తానని అన్నారు. 'జర్నలిస్టులుగా మీరు ప్రొఫెషనల్స్. మీ బాధ్యతలను మీరు నిర్వర్తించాల్సిందే. మీడియా మిత్రులుగా, ఫోర్త్ పిల్లర్‌గా మీ పని మీరు చేయాల్సిందే. నిష్పక్షపాతంగా, భయం లేకుండా మీ వృత్తి ధర్మాన్ని మీరు నిర్వర్తించాల్సిందే. అందుకు మేం సపోర్ట్ ఇవ్వాల్సిందే. సెక్యూరిటీ కల్పించాల్సిందే' అని సానుకూలంగా స్పందించారు. ఉరవకొండ, పాల్తూరులో గతంలో జర్నలిస్టులపై దాడి చేసినవారిపై కేసులు నమోదు చేశామని గుర్తు చేశారు. ఏవిధంగా చూసినా ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానవీయమేనని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రత్యేక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేస్తామని అన్నారు. అంతవరకు గ్యారంటీ ఇవ్వగలనని అన్నారు.

ఇలాంటి దాడులకేనా సిద్ధం?



మీడియాపై దాడులు చేయించేందుకేనా సిద్ధం సభలు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగానే మీడియాపై దాడి జరగడం సిగ్గు చేటు. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీడియా స్వేచ్ఛను హరించడం తగదు. దాడులకు తెగబడుతున్న వైసీపీకి నూకలు చెల్లాయి. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

- ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు

ప్రజాస్వామ్యంలో చీకటి రోజు..



జర్నలిస్టుపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నాం. ఇది చీకటి రోజు. పాత్రికేయులకే ప్రభుత్వం రక్షణ కల్పించకపోతే ప్రజలకు ఏం కల్పిస్తుంది? శ్రీకృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడి చేసిన వారిపై హత్యానేరం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

అబ్దుల్ అబూ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి

సిద్ధం సభ.. ప్రజలను భయపెట్టేందుకే..



పెనుకొండ టౌన్: సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేయడం ద్వారా ప్రజలను భయపెట్టేలా సీఎం జన్ సందేశం ఇచ్చారు. దాడి అమానుషం. వైసీపీ పాలనలో జర్నలిస్టులకే రక్షణ లేదు. సామాన్య ప్రజలపై అరాచకాలు చేస్తే దిక్కేలేదు. దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

- సవిత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రతికాస్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వం



రాష్ట్రంలోఎవరైనా సరే ప్రభుత్వ దుశ్చర్యలను ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులకు దిగుడం పరిపాటైంది. ప్రభుత్వం ఆంధ్రజ్యోతి తదితర చానల్స్ ను వెలివేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే. ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇలాంటి దుర్మార్గపు చర్యలను సహించేది లేదు. ఈ విషయాన్ని రాష్ట్ర గవర్నర్ , డీజీపీ, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళతాం. దోషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదు.

- జీఎం శేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

దాడి పిరికిపంద చర్య



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై రాప్తాడు సిద్ధం సభలో దాడి చేయడం వైసీపీ నాయకుల పిరికిపంద చర్య. సిద్ధం సభ సాక్షిగా ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, ఇతర పాత్రికేయులపై వైసీపీ మూకలు దాడి చేయడం అమానుషం. రాప్తాడు సిద్ధం సభకు తన వృత్తిధర్మంగా వెళ్లి కవర్ చేస్తున్న శ్రీకృష్ణపై జరిగిన దాడిని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది.

- జగదీష్, సీపీఐ రాష్ట్ర నాయకుడు

సభ్యసమాజం తలదించుకునేలా..



మీడియాపై దాడి హేయం. ఇది పిరికిపందల చర్య. విధినిర్వహణలో ముఖ్యమంత్రి పర్యటనను కవర్ చేయడానికి వెళ్లిన ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. మీడియాకే రక్షణ లేదంటే సామాన్య పరిస్థితి ఏమిటి? కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీకృష్ణకు అండగా ఉంటాం.

- శంకర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు

దాడి హేయం



కదిరి: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూకలు దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ కదిరి నియోజవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. వైసీపీ పాలనలో సామాన్యుల నుంచి అన్ని పార్టీలవారిపై దాడులు జరిగాయన్నారు. నేడు పాత్రికేయులను సైతం వదలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని మంటకలిపారని మండిపడ్డారు. వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలన్నారు.

రౌడీమూకలను వెంటనే అరెస్టు చేయాలి



జిల్లాకేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 19: జర్నలిస్టులపై దాడిచేసిన వైసీపీ రౌడీమూకలను వెంటనే అరెస్టు చేయాలని టీడీపీ జిల్లాకార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన నాయకులు తిరుపతేంద్ర డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లాకేంద్రంలోని హనుమాన్ కూడలిలో నల్లరిబ్బన్ ధరించి ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి రామాంజనేయులు, ఐటీడీపీ నియోజకవర్గ కార్యదర్శి రమణ, ఈడిగసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమణ, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, పల్లెపు జయచంద్రమోహన్, బెస్త రాజశేఖర్, బీసీ నాయకులు చలపతి, రమణ, గంగాద్రి, వెంకటరాముడు, శ్రీనివాస్, నాగేంద్ర పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ధర్మవరం, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేసినవారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీ నాయకులు డిమాండ్ చేశారు.దాడికి నిరసనగా ఎస్ఎఫ్ఐజిల్లాప్రధానకార్యదర్శి నాగార్జున, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధానకార్యదర్శి పోతలయ్య, సహాయ కార్యదర్శి సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చిన్న, నాయకులువిజయ్, అరుణ్,నందరాజుకుమార్‌లు కళాజ్యోతి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీ నాయకులు

వైసీపీ రౌడీమూకలపై చర్యలు తీసుకోవాలి

ధర్మవరం, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడి చూస్తుంటే బెస్తకులంపై దాడి చేసినట్టుగా పరిగణించాల్సి వస్తుందని ఆ కులస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బెస్తశ్రీనివాసులు, సదానంద, గడ్డంసూరి మాట్లాడుతూ..రాప్తాడు సిద్ధం సభకు కవరేజ్‌కు వెళ్లిన శ్రీకృష్ణపై విచక్షణారహితంగా దాడి చేయడం బాధాకరమన్నారు.



మాట్లాడుతున్న బెస్తసంఘం నాయకులు

ఫొటోగ్రాఫర్‌పై దాడి పిరికిపంద చర్య



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

బత్తలపల్లి, ఫిబ్రవరి19: ఫొటోగ్రాఫర్ శ్రీక్రిష్ణపై దాడి పిరికిపందల చర్య అని టీడీపీ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. విధినిర్వహణలో ఉన్న శ్రీకృష్ణను వైసీపీ గూండాలు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం దారుణమన్నరు. చల్లా శ్రీనివాసులు, జక్కంపూటి నాగభుషణ, రమేష్ బాబు, నారాయణస్వామి, పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు

నల్లచెరువు: రాప్తాడు సిద్ధం సభలో వైసీపీ రౌడీమూకలు స్టాఫ్ ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేయడం హేయమైన చర్య అని మండల పాత్రికేయులు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రమణబాబుకు వినతిపత్రం అందించారు. ఫొటోగ్రాఫర్‌పై దాడిచేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

పునరావృతం కాకుండా చూడాలి



సోమశేఖర్

కదిరిఅర్బన్, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ రౌడీమూకల దాడి పిరికి పంద చర్య అని టీడీపీ జిల్లా అధికారప్రతినిధి వల్లెపు సోముశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. రాజకీయాలు రాజకీయంగానే ఉండాలేకానీ, జర్నలిస్టులపై దాడిచేయడం హేయమన్నారు. ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా దాడిచేసినవారిన శిక్షించాలన్నారు.

వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయాలి

ధర్మవరం, ఫిబ్రవరి 19: శ్రీకృష్ణపై దాడి అమానుషమని టీడీపీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు అన్నారు. సోమవారం ఎన్టీఓ కార్యాలయ ఆవరణలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రాప్తాడు వద్ద నిర్వహించిన సిద్ధం సభలో కవరేజ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీ మూకలు విక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. టీడీపీ ఎస్సీసెల్ నాయకులు సుబ్బారావుపేట గంగప్ప, గంగాద్రి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేగాటిపల్లి వరదరాజులు

యువకుడి ఆత్మహత్య

నల్లమాడ, ఫిబ్రవరి 19: మండలంలోని చౌటకుంటపల్లి సమీపాన నల్లమాడ-కొండకమర్ల ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న మామిడి తోటలో బాబా ఫక్రుద్దీన్ (24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఓడీసీ మండలంలోని కొండకమర్ల గ్రామానికి చెందిన మృతుడి తండ్రి ఎస్ మహబూబ్‌బాషా పోలీసులకు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. కుమారుడు కొన్నియేళ్లనుంచి అనార్యోంతో బాధపడుతుండేవారు. అనంతపురంలోని ప్రశాంతి మైండ్‌కేర్ ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు. 17వతేదీన సాయంత్రం 5గంటల సమయంలో గోరంట్లలో మరదులు షహనాజ్ ఇంటికి వెళతానని బట్టలు తీసుకుని ఇంటి నుంచి వెళ్లాడు. 18న ఆదివారం మరదలుకు ఫోన్‌చేసి బాబా ఫక్రుద్దీన్ వచ్చారా అడగ్గా, రాలేదని చెప్పారు. సోమవారం చౌటకుంటపల్లి సమీపంలోని మామిడి తోటలో ఉరి వేసుకున్నట్లు గ్రామస్థులు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి సీఐ రాజేంద్రనాథ్‌యాదవ్, ఎస్ఐ రమేష్ బాబు పరిశీలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళ అదృశ్యం

కొత్తచెరువు, ఫిబ్రవరి 19: మండలంలోని మరకుంటపల్లిగ్రామానికి చెందిన వివాహిత అనూష గతనెల30వతేదీ నుంచి కనిపించలేదనిఆమె తల్లి చిన్నాగమ్మ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ రాజారమేశ్ తెలిపారు. ఆమె ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. ముదిగుబ్బ మండలం గుంజేపల్లికి చెందిన అనూషను మరుకుంటపల్లికి చెందిన సాయికి ఏడాది క్రితం ఇచ్చి వివాహం చేశారు. భార్యాభర్తల గొడవల వల్ల అనూష భర్తకు చెప్పకుండా ఇంటినుంచి వెళ్లిపోయింది.

గళమెత్తిన పాత్రికేయులు

- ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసన
- కళాజ్యోతి సర్కిల్‌లో ఆందోళన

ధర్మవరం, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా ధర్మవరం ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయులు గళమెత్తారు. పాత్రికేయుల నిరసనకు టీడీపీ, బీజేపీ, జనసేన, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసనలో పాల్గొన్నారు. సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏకమై దాడికి పాల్పడ్డ వైసీపీ రౌడీమూకల దౌర్జన్యాన్ని ఎండగట్టారు. కాలేజ్ సర్కిల్ నుంచి ర్యాలీగా కళాజ్యోతి సర్కిల్‌కు చేరుకుని అక్కడ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సీఐ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందించారు. శ్రీకృష్ణపై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిరసనలో ప్రెస్ క్లబ్ కమిటీసభ్యులు రాంప్రసాద్, పతకమూరి నాగభూషణం, శ్రావణ్‌కుమార్, మురళీగౌడ్, జీవీ నారాయణ, రమేశ్‌నాయుడు, గ్రంధే శ్రీనివాసులు, నాగేంద్ర, భాను, భాస్కర్, ప్రసాద్, నాగరాజు, మహేశ్వరరెడ్డి, గంటాపురం నాగరాజు, రాజ, మంజు, కల్యాణ్, టీడీపీ నాయకులు పరిశే సుధాకర్, ఫణికుమార్, భీమనేని ప్రసాద్‌నాయుడు, కుంటిమద్ది రంగయ్య, రాళ్లపల్లి షరీఫ్, గోసల శ్రీరాములు, జిలకర శీన, మాధవరెడ్డి, నాగేంద్ర, అనిల్, ఆనందరెడ్డి, బీజేపీ నాయకులు డిష్‌రాజు, దుస్సాక్రిష్ణ, నారాయణస్వామియాదవ్, నబీరసూల్, రాప్తాటిరాము, నారాయణస్వామి, జనసేన నాయకుడు అడ్డగిరి శ్యాంకుమార్, సీపీఐ మధు, వెంకటనారాయణ, వెంకటస్వామి, పోలా లక్ష్మీనారాయణ, సీపీఎంనాయకులు ఎస్‌హెచ్‌బాషా, ఎల్ ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు బూదెప్ప పాల్గొన్నారు.



సీఐ సుబ్రహ్మణ్యానికి వినతి ఇస్తున్న జర్నలిస్టులు, ప్రతిపక్షాలు

వైసీపీ అల్లరిమూకలను అరెస్టు చేయాలి

కదిరి/కదిరి అర్బన్, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి మూకలు దాడిచేయడం హేయమైన చర్య. దాడి చేసినవారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఆదివారం రాప్తాడులో సిద్ధం సభ సందర్భంగా శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి మూకలు విచక్షణా రహితంగా దాడిచేయడం దుర్మాగమన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. వారితోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియ పాత్రికేయులు పాల్గొన్నారు. శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ పలువురు నాయకులు ఖండించారు. ఖండించిన వారిలో మహిళా సభ్యులు పర్వీన్‌బాను, జనసేన భైరవప్రసాద్, టీడీపీ నాయకుడు మనోహర్‌నాయుడు, రాజశేఖర్ బాబు, పట్టణ కన్వీనర్ డైమండ్ ఇర్షాద్ రైతు సంఘం బడా సుబ్బిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాజేంద్ర, బీఎస్పీ బెనర్జీ, కాంగ్రెస్ నాయకులు కదిరప్ప, మునికుమార్, నాయకులు నాగభూషణం నాయుడు, గోపాల్‌నాయుడు, రాజేంద్రనాయుడు, బొట్టు చంద్ర, గంగరాజు, సీఎండీ ఇస్మాయిల్, సులేమాన్, అయూబ్, పీట్ల రమణమ్మ, ప్రేమలత, జనసేన భైరవప్రసాద్, రవీంద్రనాయక్, రవికుమార్, బీజేపీ ఎర్రమశెట్టి రమేష్, వామపక్ష నాయకులు సుబ్బిరెడ్డి, జీఎల్ నరసింహులు, విద్యార్థి సంఘం నాయకులు రాజేంద్ర, బాబ్‌జాన్, విజయ్, జిలాన్, కె. శంకర, కె.వి. నాగప్ప ఉన్నారు.



ఏఎస్ఓకు వినతి పత్రం ఇస్తున్న విలేకరులు, నాయకులు

అధికారంలోకి రాగానే సొసైటీ భూముల అక్రమాలపై విచారణ

- తాగునీటి సమస్య పరిష్కరించలేని కేతిరెడ్డి
- టీడీపీలోకి చేరిన వలంటీర్ దంపతులు
- భవిష్యత్తుకు గ్యారెంటీలో పరిటాల శ్రీరామ్

ధర్మవరంరూరల్, ఫిబ్రవరి 19: సొసైటీభూముల పంపిణీలో అధికారపార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని, టీడీపీ అధికారంలోకి వచ్చాక విచారణ చేసి పేదలకు పంచుతామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్ అన్నారు. సోమవారం మండలంలోని చిగిచెర్ల గ్రామంలో ఆయన బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోకి ఆయన రాగానే పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటిముందు హారతులు పట్టి పూలు చల్లుతూ గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ఏ ఇంట్లో ఎంతమంది లబ్ది జరుగుతుంది, వాటి వల్ల ఎంతమేర ఆర్థికసాయం అందుతోందని వివరించారు. శ్రీరామ్ మాట్లాడుతూ సొసైటీ భూముల విషయంపై తనకు ఇప్పటికే స్పష్టత ఉందని, వైసీపీ నాయకులు చేసిన అరాచకాల మీద ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రతిరోజు గుడ్‌మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తానని చెబుతూ కనీసం తాగునీటి సమస్యను పరిష్కారించలేకపోతున్నారన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీచైర్మన్ ఓబిరెడ్డి, కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, మహేష్ చౌదరి, కన్వీనర్ పోతుకుంటలక్ష్మన్న, మాజీ జడ్పీటీసీ మేకలరామాంజినేయులు, గొట్లూరుశ్రీనివాసులు, విజయసారథి, సర్పంచ్ ముత్యాలప్పనాయుడు, రాఘవరెడ్డి, అజయ్, ఓబిరెడ్డి, శివారెడ్డి, గణేష్, ఆదినారాయణ, చంద్రాయుడు, విజయ్‌చౌదరి, గరుడంపల్లి చంద్రాయుడు, అంజి, చంద్రశేఖర్, జంగంనరసింహులు, మల్లేనిపల్లి చంద్ర, అనిల్‌గౌడ్, రామ్మోహన్‌రెడ్డి, కాలనీయాత్ అశోక్, నారాయణప్ప, హేమంత్, చిన్నకదిరయ్య, ఎర్రఓబిలేసు, ఆనంద్, అశోక్‌వాల్మీకి, సంగాలబాలు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి కరపత్రాలను చూపుతున్న పరిటాలశ్రీరామ్

టీడీపీలోకి చేరిన వలంటీర్ కుటుంబం

చిగిచెర్ల గ్రామానికి చెందిన వైసీపీ నుంచి వలంటీర్ కుటుంబం నరసింహమూర్తి దంపతులు టీడీపీలోకి చేరారు. వైసీపీ ఉన్న అధికవర్షాలు, గాలులకు మా ఇళ్లు కూలిపోతే కనీసం పలకరించే నాథుడే రాలేదని, ఎమ్మెల్యేకు సమస్యను చెప్పుదామన్న స్థానిక నాయకులు అడ్డుపడ్డారని దీంతో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరామన్నారు. అలాగే మరో నాలుగు కుటుంబాలు నరసింహులు, మారెప్ప, రాజశేఖర్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల అనారోగ్యాలకు గురై సీనియర్ కార్యకర్తలు నాగేంద్ర, మారెప్ప, ఎట్టినారాయణ మృతిచెందారు. పరిటాలశ్రీరామ్ బాధిత ఇళ్ల వద్దకు వెళ్లి మృతిచెందిన కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దాడి హేయమైన చర్య



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

బుక్కపట్నం, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీముకాలు దాడి హేయమైన చర్య అని టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్ఓ లక్ష్మీనారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు. మండల కన్వీనర్ చింతా మల్లిరెడ్డి, నాయకులు వెంకటరాముడు, కరణం శ్రీరాములు, ఆంజనేయులు, సూరి, నాయుడు, నాయకులు, కార్యకర్తలున్నారు.

టీడీపీ సైకిల్ బహూకరణ

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 19: మండలంలోని కొండకమర్ల గ్రామానికి చెందిన ఐటీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పొగాకు షాన్వాజ్‌కు సోమవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరి నుంచి వచ్చిన టీడీపీ గుర్తు సైకిల్‌ను మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి బహూకరించారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో టీడీపీ సమావేశం అనంతరం షాన్వాజ్‌కు సోషల్ మీడియాలో టీడీపీ యాప్‌ద్వారా కార్యకర్తలకు, పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీపరంగా జరిగే ప్రతి కార్యక్రమాన్నితెలిపినందుకు అత్యధిక పాయింట్లు సాధించారు. ఇందుకు బహుమతిగా టీడీపీ గుర్తు సైకిల్ చిహ్నాన్ని, పల్లెతోపాటు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి జయప్రకాష్ అందించారు. ఆర్ఎంపీ జాకీర్ అహమ్మద్, క్లస్టర్ ఇన్‌చార్జి నారపరెడ్డి, మైనార్టీ గండికోట ఇర్షాద్, అబ్బాస్, నిజాం, సలాం, పవన్‌కళ్యాణ్, మల్లికార్జున, శ్రీనివాసులు, పాపన్న, చవిటి క్రిష్ణ, సుధాకర్, చాంద్‌బాషా, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు అండగా ఉంటా: పల్లె

పుట్టపర్తి, ఫిబ్రవరి 19: టీడీపీ కార్యకర్తలకు ప్రాణం ఉన్నంతవరకు అండగా ఉంటానని మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి మండలాలు, బూత్, కన్వీనర్లు, ఇన్‌చార్జిల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...నా 25ఏళ్ల రాజకీయ జీవితంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశానన్నారు. పార్టీనే నాకు సర్వస్వమని, కార్యకర్తల కోసం జీవితం అంకితం చేస్తానన్నారు. 22వ తేదీ నుంచిఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలన్నారు. వైసీపీ అవినీతి అక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రిపల్లె

రాజకీయ వేదికగా 'వలంటీర్లకు వందనం'

కదిరిఅర్బన్, ఫిబ్రవరి 19: సాధారణంగా ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగానికి సంబంధించినవారితో జరుపుతారు. అందకు భిన్నంగా మండలాధికారులు స్వామిభక్తిని చాటుకుంటూ అధికార పార్టీ నాయకులను వేదిపై కూర్చోబెట్టి ప్రభుత్వ కార్యక్రమాని కానించారు. విధుల్లో ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు ప్రభుత్వం నగదు పురస్కారం అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్ల వందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేని కాకుండా వైసీపీ నియోజకవర్గ సమన్వయక కర్త మక్బూల్ బాషా, నాయకులు బత్తల హరిప్రసాద్, సర్పంచ్‌ల కుటుంబ సభ్యులు, తనయులతో కార్యక్రమం రాజకీయ సభగా మర్చారు. వేదికపైన ఎంపీపీతోపాటు వైసీపీ నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి, హరిప్రసాద్ ఉన్నారు.



ఎంపీపీ పక్కనే వేదికపై వైసీపీ నాయకులు

మానవతా విలువల్లేని పాలనకు నిదర్శనం



ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి మానవతా విలువల్లేని వైసీపీ పాలనకు నిదర్శనం. సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించకపోవడం జగన్ అహంకారపూరిత, దౌర్జన్యపాలనకు నిదర్శనం. ఇలాంటి పాలకులు ఉండటం రాష్ట్రం చేసుకున్న ఖర్మ. ఇప్పటికైనా కళ్లు తెరిచి, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- హరికృష్ణాగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు

లోక్‌అదాలత్ ఫలాలు అందరికీ తెలపాలి

కదిరిలీగల్, ఫిబ్రవరి 19: సామాన్య ప్రజలకు లోక్ అదాలత్ ద్వారా జరిగే ప్రయోజనాలను తెలియచెప్పాలిన బాధ్యత న్యాయవాదులపై ఉందని మండల న్యాయాధికారి సేవా సంస్థ చైర్మన్, న్యాయాధికారి ఎస్. జయలక్ష్మీ, న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ మార్చి 9న నిర్వహించేందుకు ఉన్నత న్యాయస్థానాలనుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమీక్ష సోమవారం నిర్వహించారు. సమాజ హితంకోసం, సామాన్యుల సంక్షేమ సంరక్షణ కోసం లోక్‌అదాలత్ ఆవిర్భావించిందన్నారు. లోక్‌అదాలత్ ద్వారా చిన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు.



సమీక్షలో పాల్గొన్న న్యాయాధికారులు జయలక్ష్మి, ప్రతిమ

ఎనుములపల్లిలో శ్రీహరిహర క్షేత్రం

పుట్టపర్తి, ఫిబ్రవరి 19: జిల్లా కేంద్రంలోని ఎనుములపల్లిలో రూ.300 కోట్ల వరకు దాతల సహకారంతో శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను సోమవారం వేదపండితులు ప్రారంభించారు. సత్యసాయిసెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పూజల్లో పాల్గొన్నారు. మొదటి రోజు గణపతిపూజతో ప్రారంభించారు. 22న ప్రాణప్రతిష్ఠ, పూర్ణాహుతితో కార్యక్రమాలను ముగిస్తున్నట్టు ఆలయ నిర్వాహకుడు శ్రీరాములు పేర్కొన్నారు.



ఆలయాన్ని సందర్శిస్తున్న ఆర్‌జే రత్నాకర్

అలరించిన హృదయవాణి సంగీత కచేరి

పుట్టపర్తి, ఫిబ్రవరి 19: సత్యసాయి భక్తులు చేపట్టిన హృదయవాణి సంగీత కచేరి అలరించింది. సోమవారం సాయంత్రం సాయికుల్వంత్ సభామండపంలో చైనా భక్తులు సంగీత కచేరి నిర్వహించారు. మొదట విద్యార్థులు నృత్యంతో భక్తులను తన్మయిలును చేశారు. అనంతరం సింగపూర్‌కు చెందిన సత్య సావిత్రి బృందం హృదయవాణి సంగీత గానకచేరి నిర్వహించారు. అనంతరం భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

29లోగా భవనాలను పూర్తిచేయండి

పుట్టపర్తి, ఫిబ్రవరి 19: జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలన్నింటిని 29వ తేదీలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనలో కలెక్టర్ పాల్గొని ఫిర్యాదులుస్వీకరించారు. 240 మంది ఫిర్యాదులు అందాయి. డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డి,టీపీఓ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సైకో పాలనను సాగనంపుదాం

బత్తలపల్లి, ఫిబ్రవరి 19: సైకో ముఖ్యమంత్రి జగన్ పాలనను సాగనంపి ప్రజా పాలన నడిపే చంద్రబాబును తెచ్చుకుందామని టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని నల్లబోయనపల్లి పంచాయతీలో సోమవారం టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమము నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలగురించి వివరించారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, జక్కంపూటి నాగభూషణ, సాంబా, సురేంద్రనాయుడు, నారాయణస్వామి పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి



ఎస్ఐకి వినతిపత్రం సమర్పిస్తున్న పాత్రికేయులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 19: ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణరహితంగా దాడిచేసిన వైసీపీ అల్లరిమూకలను గుర్తించి, అరెస్టు చేయాలని పాత్రికేయులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ జాకీర్‌కు అందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కెళ్లి ఎస్ఐ వంశీకృష్ణకు వినతి పత్రం అందించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి చలపతినాయుడు డిమాండ్ చేశారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రవికుమార్, చలపతి, రత్నాబాయి, రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల నిరసన



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న విలేకరులు, టీడీపీ, సీపీఐ నాయకులు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 19: రాప్తాడులో జరిగిన వైసీపీ పార్టీ సిద్ధం బహిరంగ సభలో, ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి హేయమైన చర్య అని టీడీపీ, సీపీఐ నాయకులు ఖండించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాత్రికేయులు, టీడీపీ, సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి తుమ్మల మనోహర్, సూర్యశేఖర్‌రాజు, చంద్రబాబు, నారాయణస్వామి, అమీర్, నందా, ఆంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి చల్లాశ్రీనివాసులు, ముదిగుబ్బ పాత్రికేయులు రఘు, నాయుడు, గోవర్ధన్, కుతుబుద్దీన్, రాజేష్, దొడ్డప్ప పాల్గొన్నారు.

తప్పులు ఎత్తి చూపితే దాడులా?

ధర్మవరం, ఫిబ్రవరి 19: తప్పులు ఎత్తిచూపితే మీడియా ప్రతినిధులపై దాడులు చేస్తారా అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... రాప్తాడులో సిద్ధం సభ కవరేజ్‌కు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ గూండాలు దారుణంగా కర్రలతో, పిడిగుద్దులతో దాడి చేసి తీవ్రంగాగాయపరచడాన్ని ఖండించారు.



చిలకం మధుసూదన్‌రెడ్డి

ఫొటో జర్నలిస్టుపై దాడి దారుణం

నల్లమాడ, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేయడం అమానుషమని టీడీపీ మండల నాయకులు ఖండించారు. సోమవారం బుట్టి నాగభూషనాయుడు నివాసంలో విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ వైసీపీ దాడులు రోజురోజుకు మితిమీరిపోతున్నాయన్నారు. దాడికి పాల్పిడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

తాడిమర్రి, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరిమూకలుదాడిచేయడం అమానుషమని టీడీపీ మండల కన్వీనర్ కూచిరామ్మోహన్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని ఏకపాదంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ ధ్వంసమయ్యాయని, ఇప్పుడు కొత్తగా పత్రికావిలేకరులపై దాడిచేసి జనాలను భయపెట్టేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. టీడీపీ నాయకులు మల్లికార్జున, మీనాక్షి, పెద్దన్న, రాజు, కూచి ప్రతాప్‌నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

దాడి దుర్మార్గం



గోనుగుంట్ల భూషణ్

తాడిమర్రి, ఫిబ్రవరి 19: విధి నిర్వహణలో భాగంగా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు కవరేజ్‌కి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి దుర్మార్గమైన చర్యని ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలన్నారు.

స్పందన ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 19: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్పందనలో ఇచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసు అధికారులను ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఆదేశించారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆర్జీదారుల నుంచి 33 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. జిల్లాక్రైం బ్రాంచ్ సీఐ శ్రీహర్ష, లీగల్‌సెల్ అడ్వైజర్ సాయినాథరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దాడి అమానుషం



శ్రీకృష్ణపై వైసీపీ నాయకులు దాడి చేయడం అమానుషం. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిదికాదు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. కఠినంగా శిక్షించాలి.

- వేమయ్య యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి

దాడి అమానుషం



రొద్దంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న పాత్రికేయులు

రొద్దం: ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ మూకల దాడిని నిరసిస్తూ పాత్రికేయులు సోమవారం రొద్దం మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. టీడీపీ, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు చిన్నప్పయ్య మాట్లాడుతూ... వైసీపీ మూకలు తప్పతాగి ఉద్దేశ్య పూర్వకంగానే కృష్ణపై దాడి చేశారని వారిపై 307 సెక్షన్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరహరి, మాజీ సర్పంచ్ అశ్వత్థనారాయణ, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు హరి, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఇమాం సాబ్, పాత్రికే యులు సోమశేఖర్, నారాయణయాదవ్, గోవిందు, నాగరాజు, రామాంజి, శంకర్, జిరంజీవి, మహబూబ్‌బాషా, రఫిక్, కిష్ట, టీడీపీ నాయకులు ఉగ్గిరప్ప, నాగప్ప, సర్పంచ్ నాగరాజు, తిరుపాల్ నాయుడు, చంద్రశేఖరనాయుడు, గోపాల్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రంగన్న, సర్పంచ్ నాగరాజు, రుద్రప్రసాద్, సూరి, వెంకీ, బీజేపీ నాయకుడు రవి పాల్గొన్నారు.



గోరంట్లలో డీటీ రెడ్డిశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

గోరంట్ల: శ్రీకృష్ణపై జరిగిన దాడికి వ్యతిరేకంగాటీడీపీ, జనసేన నాయకుల సంయుక్తంగా బస్టాండ్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి డీటీ రెడ్డి శేఖర్‌కు వినతిపత్రం అందించారు. టీడీపీ నాయకులు సోముశేఖర్, కొత్తపల్లి నరసిం హప్ప, బెల్లా చెరువు చంద్ర, నీలకంఠారెడ్డి, వేణుగోపాల్, గిరి, అజంతుల్లా, ఉమ్మర్‌ఖాన్, శీనా, రవి, వెంకటరెడ్డి, నరేంద్రరాయల్, మనోహర్, వాల్మీకి సోము, జనసేన కన్వీనర్ సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి వెంక టేష్, అనిల్ కుమార్, నాయకులు, కార్యకర్తలున్నారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ నరసింహులు, మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గాయపడిన శ్రీకృష్ణ చికిత్స ఖర్చును వైసీపీ భరించడం తోపాటు ఆయన కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రెడ్డిశేఖర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే శ్రీకృష్ణపై దాడిని స్థానిక జర్నలిస్టులు ఖండించారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లా డీటీ రెడ్డిశేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు అశ్వత్థనారాయణ, అతావుల్లా, గంగాధర్, శివారెడ్డి, పూల వెంకటేష్, వెంకటశివ, లక్ష్మీనారాయణ, సురేంద్రనాథ్, నరసింహులు పాల్గొన్నారు.



గోరంట్లలో డీటీకి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



పురంలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు



అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

సిద్ధం ఇందుకేనా..?

- ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండించిన పలువురు నాయకులు
- వెల్లువెత్తిన నిరసనలు

రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం సభ ప్రాంగణంలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి పాల్ప డిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. సీఎం జగన్ సిద్ధం సభలు నిర్వహిస్తోంది ఇందుకేనీ అని ప్రశ్నిస్తున్నారు. శ్రీకృష్ణపై దాడికి నిరసనగా సోమవారం పాత్రికేయులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేశారు.

హిందూపురం, ఫిబ్రవరి 19: ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా టీడీపీ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద భైఠాయించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ... సిద్ధం సభలో ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజనప్ప, పట్టణాధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ... దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. వందల మంది పోలీసులు ఉండి కూడా ప్రేక్షకపాత్ర వహించడం దారుణమన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమరనాథ్, శివశంకర్, హెచ్‌ఎన్ రాము, రవీంద్ర నాయుడు, టైలర్ గంగాధర, రాఘవేంద్ర, వెంకటేష్, చంద్రమోహన్, డైమండ్ బాబా, బాచీ, నాగేంద్ర, బాబ, నాగార్జున, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో... పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబావలి, చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మీడియాపై దాడి హేయమైన చర్య అన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను తుంగలో తొక్కుతు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, దేవరాజు, లిఖిత్, వేణుగోపాల్, రాజు, మూర్తి, పవన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో... ఫొటో గ్రాఫర్‌పై దాడికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అమానుల్లి, జమీల్, మహబూబ్‌బాషా, తిరుపాల్, పెరిస్వామి, హజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల నిరసన ర్యాలీ

హిందూపురం: ఇటీవల కాలంలో పాత్రికేయులపై అధికార పార్టీ నాయకులు దాడులు అధికమయ్యాయని, దీంతో జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలంటూ పాత్రికేయులు డిమాండ్ చేశారు. గాయపడిన ఫొటో గ్రాఫర్ చిత్రాలతో ఫ్లెక్సీ ప్లకార్డులు పట్టుకొని అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ రోడ్డుపై భైఠాయించి ఆందోళన చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ శివ ప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ప్రకాష్, చంద్రశేఖరరెడ్డి, కిష్టప్ప, పీర, షబ్బీర్, సిద్ధూ, గిరి, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, ప్రశాంత్, రామాంజనేయులు, గోపాల్, జగదీష్, రమేష్, రంగనాథ్, ప్రదీప్, శివ, గంగయ్య, జబీ, గంగిరెడ్డి, మాలప్ప, చరణ్, రాజగోపాల్, శ్రీకాంత్, నంజప్ప, మంజు, జనార్దన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న పాత్రికేయులు

దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

మడకశిర/ మడకశిర రూరల్: ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మండలంలోని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. వారు సోమవారం మడకశిరలోని అమరాపురం బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నల్లబ్యాడ్జీలతో ర్యాలీగా వెళ్లారు. తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మేలకోటప్పకు, సర్కిల్ కార్యాలయంలో సీఐ మనోహర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకృష్ణపై దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ర్యాలీలు చేపట నున్నట్లు హెచ్చరించారు. అనంతరం సీఐ మనోహర్ కూడా వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల ర్యాలీకి మద్దతుగా టీడీపీ, సీపీఐ, సీపీఎం, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. జర్నలిస్టులు లోకేష్, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, విశ్వానాథ్ రెడ్డి, త్రిలోక్‌నాథ్, రాజ్‌గోపాల్, నాసిర్, ఇక్బాల్, ఆంజనేయులు, నరసింహమూర్తి, నాగరాజు, హరీష్, హనుమంతరాయప్ప, నాగరాజు, గంగాధర్, టీడీపీ నాయకులు మనోహర్, డాక్టర్ కృష్ణమూర్తి, భక్తర్, లక్ష్మీనారాయణ, పుల్లయచౌదరి, సీపీఐ నాయకులు పవిత్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



మడకశిరలో సీఐకి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

కఠిన చర్యలు తీసుకోవాలి



చిలమత్తూరు: ఫొటోగ్రాఫర్ కృష్ణపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడిన వైసీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చిలమత్తూరు మండల జర్నలిస్టులు కోరారు. వారు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ యూనాస్ బాబుకి, పోలీస్ స్టేషన్లో జమేదార్ గురుస్వామికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు పవన్, శ్రీనివాస రెడ్డి, రమేష్‌రెడ్డి, వేణుగోపాలరెడ్డి, పవన్‌కుమార్, రామాంజి, రవీంద్రారెడ్డి, బాలునా యక్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు

పెనుకొండ టౌన్: ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు హుజూర్ పేర్కొన్నారు. దాడిని ఖండిస్తూ ఆయన టీడీపీ శ్రేణులతో కలిసి సబ్‌కలెక్టర్ ఎదుట నిరసన తెలిపి జర్నలిస్టులకు మద్దతు తెలిపారు. దాడి చేసిన వైసీపీ గూండాలను అరెస్టు చేయాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, సాయిప్రసాద్, జావేద్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ, సీపీఎం, బీజేపీ, జర్నలిస్టు సంఘాల నాయకులు సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏఓకు వినతి అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అవ నీతిని, తప్పులను ఎత్తిచూపితే దాడులు చేయడం పిరికిపంద చర్యలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీరాములు, గంగాధర్, బాలస్వామి, బీజేపీ నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు రక్షణ కల్పించాలి: సీపీఐ



హిందూపురం అర్బన్: ప్రస్తుత ప్రభుత్వంలో పాత్రికేయులకు రక్షణ కరువైందని సీపీఐ నాయకుడు వినోద్ పేర్కొన్నారు. సీపీఐ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డిని కలిసి పాత్రికేయులకు రక్షణ కల్పించాలని వినతి అందించారు. కార్యక్రమంలో బీకేఎంయూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలాస్వామి, సిపిఐ పట్టణ నాయకుడు ఫకృద్దీన్, నాగరాజు పాల్గొన్నారు.

'వెంటనే అరెస్ట్ చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న జయకుమార్

మడకశిర టౌన్, ఫిబ్రవరి19: ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ ఎస్సీసెల్ నియో జకవర్గం అధ్యక్షుడు జయకుమార్ డిమాండు చేశారు. ఆయన సోమవారం అమరాపురంలో విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో రోజురోజుకు వైసీపీ అరాచకాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం సభ కవరేజీకి వృత్తి రీత్యా వెళ్లిన శ్రీకృష్ణపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసు కోవాలని డిమాండు చేశారు.

వైసీపీ మూకల దాడి దారుణం

హిందూపురం అర్బన్, ఫిబ్రవరి 19: 'సిద్ధం... సిద్ధం... అని అరుస్తున్నావు . నువ్వు దేనికి సిద్ధం జగన్‌రెడ్డి.' అని బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకుడు చలప తి, టీడీపీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకల దాడి దారుణమన్నారు. దాడిపై తమ అభిప్రాయాలు ఇలా తెలిపారు.

ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు



ఒంటరిగా తన విధులు నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్‌పై మూకుమ్మడిగా వైసీపీ శ్రేణుల దాడి చేయడం శోచనీయం. ఇంతకు మునుపు ఏ ముఖ్య మంత్రి ఇంత దుర్మార్గంగా ప్రవర్తించలేదు. దౌర్జన్యం, రౌడీయిజానికి పాల్ప డలేదు. ఇంతటి నీచ సీఎంను ఎప్పుడూ చూడలేదు. నీవు ఇంటికి పోయేందుకు సిద్ధంగా ఉండు జగన్. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

- శివశంకర్, టీడీపీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు

జగన్‌ను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది..



నిన్ను ఇంటికి పంపే సమయం దగ్గర్లో ఉంది. వెళ్లడానికి నీవు సిద్ధంగా ఉండు జగన్. సైకిల్ ప్రజల మధ్య వీధుల్లోనే ఉంటుంది. ఆ దేవుడు నీనోటే అలా పలికించాడు. ప్రశ్నిస్తే దాడులు, అరెస్టులు చేయించి నోరు నొక్కుతూ అందరినీ భయపెడుతున్నావు. కొంతమంది పోలీసులను నీ వెంట వేసు కొని దౌర్జన్యం చేస్తూ చట్టాలను, రాజ్యాంగాన్ని కాలరాస్తున్నావు.

- చలపతి, బీజేపీ ఓబీసీ రాష్ట్ర నేత

సిద్ధం అంటే ఇదేనా..?



ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వందల కోట్లు ఖర్చు పెట్టి సిద్ధం సభలను నిర్వహిస్తుండేది ఇలా తనకు నచ్చని వారిపై దాడులు చేయించడానికేనా? రాష్ట్రంలో ఐదేళ్ల కాలంలో పాత్రికేయులపై తరుచూ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడిని చూస్తే ఆటవిక చర్యగా కనిపిస్తోంది. అమానవీయంగా చితకబాదారు. ఈ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలి

- బేవనహళ్లి ఆనంద్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పిరికిపంద చర్య



ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి పిరికి పంద చర్య. ఆ దాడి చూస్తే ఎవరికైనా మనసు కరుగు తుంది. వందల మంది వెంట పడి తరుముతూ దాడి చేయడం బాధాకరం. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. వృత్తి ధర్మంలో భాగంగా విధులు నిర్వహి స్తున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ఉన్మాద చర్య. మీడియాపై ముఖ్యమంత్రి సమక్షంలోనే దాడి చేయడం దేనికి సంకేతం. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.

- మంజునాథ్, సర్పంచ్, పూలకుంట

యువత సైనికుల్లా పనిచేయాలి: బీకే



టీడీపీ సోషల్ మీడియా సభ్యులకు బహుమతులు అందిస్తున్న బీకే పార్థసారథి

పెనుకొండ రూరల్, ఫిబ్రవరి 19: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గతంలో, ప్రస్తుతం టీడీపీ చేస్తున్న కార్యక్రమాలను, వైసీపీ చేస్తున్న అరాచకాలను సోషల్ మీడియాలో ప్రచురిస్తూ యువత సైనికుల్లా పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ టీడీపీ యాప్ ద్వారా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసి లక్ష పాయింట్లను సాధించిన వారికి టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి పంపిన సైకిల్ బహుమతులను సోమవారం పెనుకొండలోని పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఎన్నికల తరుణంలో సోషల్ మీడియాలో యువత చురుగ్గా పని చేయాలని ఈ సందర్భంగా పార్టీ సోషల్ మీడియేటర్లకు సూచించారు. బహుమతులు అందుకున్న వారిలో గోరంట్ల మండలం అగిశం భరత్, లక్ష్మీపతి, రాఘవేంద్ర, పరిగి మండలం నుంచి జయరామ్ ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ రవిశంకర్, మాజీ ఎంపీపీ కేశవయ్య, గుట్టూరు చిన్న వెంటకరాముడు, లక్ష్మీనారాయణరెడ్డి, గుట్టూరు నాగరాజు, ఐటీడీపీ నవీన్, సూరి, సబ్బీర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే లక్ష్యం సాధ్యం

హిందూపురం అర్బన్, ఫిబ్రవరి 19: విద్యార్థులు కష్టపడి చదివితే అనుకున్న లక్ష్య చేరుకుంటారని పాంచజన్య పాఠశాల వ్యవస్థాపకుటు శ్రీనివాసులు పేర్కొన్నారు. పాఠశాలలో సోమవారం సరస్వతీ పూజ చేశారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎం శశికళ, సతీష్‌కుమార్, రజాక్, విద్యార్థులు పాల్గొన్నారు.

దున్నపోతు దాడిలో మహిళకు గాయాలు

రొళ్ల, ఫిబ్రవరి 19: మండలంలోని బీజీ హళ్లిలో కెంచమ్మ(82) అనే మహిళపై సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో దున్నపోతు దాడి చేయడంతో తీవ్రగాయా లయ్యాయి. ఆమెను రొళ్ల పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యంకోసం బెంగళూరుకు తరలించారు.

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

రొళ్ల: మండలంలోని ఆర్ గొల్లహట్టి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నా యకుడు ఈరన్న సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. టీడీపీ నాయకులు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు జీకే ఈరన్న, సన్నతిమ్మప్ప, మండల కన్వీనర్ దాసిరెడ్డి, రామకృష్ణ, యోగానంద్, హనుమంతనాయక్ తదితరులు ఉన్నారు.

భద్రా నీటి తరలింపు ఆలస్యంపై ఆగ్రహం



రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుసంఘం నాయకులు

పావగడ, ఫిబ్రవరి 19: భద్రా నీటిని పావగడ తాలూకావ్యాప్తంగా అన్ని గ్రామాలకు తరలించడంలో ఆలస్యం వహిస్తుండడంపై రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పావగడలో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. 2017 సంవత్సరంలోనే భద్రా నీటిని తుంగభద్రా డ్యాం నుంచి మొలకాల్మూరు, చళ్లకెరె మీదుగా పావగడకు తరలించేందుకు రూ. 2023 కోట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య విడుదల చేశారన్నారు. ఏడేళ్ల పూర్తికావస్తున్నప్పటికీ భద్రా నీటి తరలింపు సమస్య ఎక్కడ తలెత్తిందని రైతులు ప్రశ్నించారు. ఈవిషయంపై సోమవారం పావగడలో పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఇంజనీర్లు, సంబంధిత అధికారులు ఈసంవత్సరం మార్చి 31లోగా పావగడ తాలూకాకు తరలిస్తామని, దానికి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చిన మీదటే వారు ధర్నా విరమించారు. అనంతరం కడపలచెరువు గ్రామంలో ఓప్రైవేట్ సోలార్ సంస్థ ఒక మహిళా రైతుపై అక్రమంగా కేసు పెట్టి వారి భూమిని ఆక్రమించుకొన్నారని, జిల్లా కలెక్టర్ దిగివచ్చి మహిళా రైతుకు న్యాయం చేకూర్చే వరకు ధర్నా కొనసాగిస్తామని రైతు సంఘం అధ్యక్షుడు పూజారప్ప తెలియజేశారు.

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

- మహిళ మృతి... ఐదుగురికి గాయాలు
- బాధితులందరిదీ ఒకే కుటుంబం
- చిలమత్తూరు మండల వాసులు

చిలమత్తూరు, ఫిబ్రవరి 19: కర్ణాటకలోని బాగేపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారంతా ఒకే కుటుంబ సభ్యులు. మండలంలోని పాతచామలపల్లికి చెందిన సునందమ్మ, నారాయణరెడ్డిల కుమార్తె వెన్నెల (34), అల్లుడు శివకుమార్ బెంగళూరులో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి కుమార్తె శ్రావణి, కుమారుడు పునీత్ ఉన్నారు. వెన్నెల, శివకుమార్ కుటుంబసమేతంగా ఆదివారం బెంగళూరు నుంచి గోరంట్లలో జరిగిన వివాహానికి హాజరై సొంతూరుకు వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున వెన్నెల తల్లి సునందమ్మను, పెద్ద నాన్న చౌడిరెడ్డిని వెంటబెట్టుకొని వారు కారులో బయలుదేరారు. పాతచామలపల్లి నుంచి వీరాపురం మీదుగా జాతీయ రహదారి 44లోకి చేరుకుని, తమ వాహనాన్ని బెంగళూరు వైపు మలుపుతిప్పుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. దీంతో ఓ పక్కకు పడిన వాహనం అక్కడ ఉన్న ట్యాంకర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో వెన్నెల అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త శివకుమార్, చిన్నారులు పునీత్, శ్రావణి, తల్లి సునందమ్మ, పెద్దనాన్న చౌడిరెడ్డి తీవ్ర గాయాలపాలయ్యారు. కారు నుజ్జునుజ్జు అయిపో యింది. బాగేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రమాదంలో గాయపడిన వారి వద్ద ఉన్న 20 తులాల వరకు బంగారం ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు వారి కుటుంబసభ్యులు వాపోయారు. ఒకే కుటుంబానికి చెందిన వారు ప్రమాదానికి గురవడంతో పాతచా మలపల్లి విషాదంలో మునిగిపోయింది.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు

రొళ్ల, ఫిబ్రవరి 19: ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీడీపీ మండల నాయకులు పేర్కొన్నారు. వారు సోమవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాడ్‌చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప, టీడీపీ జిల్లాకార్యదర్శి రవి భూషణ్, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అనుబంధ కమిటీల నియామకం

మడకశిర రూరల్, ఫిబ్రవరి 19: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలోని మడకశిర మండలానికి సంబంధించి అనుబంధ కమిటీల నియామక జాబితాను విడుదల చేసినట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా రామాంజి, ప్రధాన కార్యదర్శిగా నరసింహమూర్తి. తెలుగు యువత అధ్యక్షుడిగా మారుతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగభూషణం. టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా శశికుమార్‌ను నియమించారు. టీఎన్ టీయూసీ కమిటీ అధ్యక్షుడిగా నాగేంద్ర, కార్యదర్శి నరసంహమూర్తి. ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నగేష్, కార్యదర్శిగా రాముడు, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా బద్రీ, కార్యదర్శిగా లోకేశ్‌నాయక్‌ను నియమించారు. అలాగే తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలిగా శారదమ్మ, కార్యదర్శిగా ప్రమీలమ్మ. తెలుగు రైతు అధ్యక్షుడిగా రవీంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంజునాథ్. మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శిగా సమీర్‌ను నియమించినట్లు తెలిపారు.